## ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**ఆదిలాబాద్ ఆగస్టు 15(ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ ఆలీ షబ్బీర్ తో కలసి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు మహమద్ ఆలీ షబ్బీర్ పోలీసుల గౌరవం వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రదర్శనను చూశారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి పాటలపై చేసిన నృత్యాలను తిలకించారు. తదనంతరం జిల్లాలోని వివిధ శాఖలలో ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులకు ప్రభుత్వ సలహాదారులు మహమద్ ఆలీ షబ్బీర్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం లతో కలసి ప్రశంస పత్రాలను అందజేశారు.

## ఆశ్రమ పాఠశాల వార్డెన్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ ఆగస్టు 15(ప్రభాత సమాచారం)** విధులలో నిర్లక్ష్యం చేస్తున్న ఖండాల ప్రభుత్వ గిరిజన శాటిలైట్ సెంటర్ పొతగూడ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జైవంత్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సస్పెండ్ చేసారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఐటీడీఏ కార్యాలయంలో స్వాత్యంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఉట్నూర్ ఆగస్టు 15(ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్, గ్రామపంచాయతీ, పాక్స్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఐబీ చౌక్ లతో పాటు ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన స్వాత్యంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నా రు. మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సంద







ర్భంగా మాట్లాడుతూ. ఎందరో త్యాగదనుల మూలంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. ఈ దేశం కోసం మహనీయులు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాల ను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదువు కొని సమాజంలో గొప్ప స్థాయిలో నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు తీవ్రత ఎక్కువ ఉంటుందని, నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పని చేస్తోందని తెలిపా రు. అనంతరం ఐటీడీఏ పిఓతో కలసి వివిధ శాఖలలో మంచి సేవలం దించిన అధికారులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఐటీడీఏ పిఓ ఖుష్బు గుప్త, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోహత్య కేసును చేదించిన పోలీసులు నిదింతుల అరెస్టు



**లక్షెట్టిపేట ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** లక్సెట్టిపేట పట్టణం లో ఈనెల 13న రాత్రి సుమారు హాజీపూర్ మండలం సబ్బేపల్లి గ్రామానికి చెందిన బోళ్ళ వ్యాపారి అయిన చింతల దేవయ్యఏదేవేందర్ ఏ దేవా (37 ) హత్య కేసును 24గంటల్లో చెందించిన పోలీసులు నిందితులను ఆరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఈ సందర్భంగా హత్య కు గల కారణాలని స్థానిక లక్సెట్టిపేట పోలీసు స్టేషన్ లో గురువారం మంచిర్యాల ఏసిపి ఆర్.ప్రకాష్ మీడియాకు వివరాలు తెలిపారు. మృతుడు దేవయ్య ఏ దేవేందర్ ఏ దేవ బొళ్ళ వ్యాపారం చేస్తూ జీవితం సాగించేవాడని అతనికి దోనబండ గ్రామానికి చెందిన ఒక మహిళ తో వివాహేతరత సంబంధం కొనసాగించే వాడు, వివాహేతర సంబంధం మహిళా భర్త కి తెలియడం తో సదరు మహిళకు తన భర్తకు కుటుంబం లో గొడవలు జరిగి భర్త ఆత్మహత్య చేసుకుని చనిపోయడు, ఆత్మహత్య చేసుకుని చనిపోయిన వ్యక్తి అన్నలు మృతుడు దేవయ్యనే తన తమ్ముని చావుకు కారణం అని అంతే కాకుండా తన తమ్ముడు చనిపోయక కూడా ఇంకా అదే మహిళా తో అక్రమ సంబంధం కొనసాగించడం తో పరువు పోతుందని పగ పెంచుకుని పథకం ప్రకారం తన సోదరులు దొనబండ గ్రామానికి చెందిన కోట సత్తయ్య, కోట అంజన్న, కోట సాయిలు ముగ్గురు కలిసి మంగళ వారం లక్సెట్టిపేట్ కి పని నిమిత్తం వచ్చిన దేవయ్యని మాయమాటలు చెప్పి తన తో కలిసి మద్యం తాగి ఇంటికి వెళ్తున్న సమయం లో ఉత్కూర్ శివారులోని గురునానక్ ఫంక్షన్ హాల్ దగ్గర లోని ఇనుప సామానులు కొనే దుకాణం పక్కన ఉన్న మట్టి రోడు పై వారి వెంట తెచ్చుకున్న ఇనుప పైపుతొ దేవయ్య తలపై బలంగా కొట్టి హత్య చేశారు. నిందితులని చకచక్యంగా 24గంటల్లో పట్టుకుని కేసు ఛేదించిన లక్సెట్టిపేట్ %ci% నరేందర్ %si% సతీష్ %PC% లు సంతోష్ నాయక్, తిరుపతి, అంజిబాబు, సుధాకర్, కుమార స్వామి, రమేశ్ లను ఏసి పిప్రకాష్ గారు అభినంధించినారు.

# వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్

### ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు



**వీణవంక ఆగస్టు 15 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు 36వ జన్మదిన సందర్భంగా గురువారం వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చిన్న వయసులోనే హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు కష్టసుఖాలు తెలుసుకుంటూ వాటి పరిష్కారంలో తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకున్న టువంటి యువ నాయకుడు ప్రణవ్ బాబు అన్నారు. వారి తాతల కాలం నుండి వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అంకితమై ప్రజాలకు సేవ చేస్తున్నారు వాటిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణవ్ బాబు కు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టిక్కెట్ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండి హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నటువంటి ప్రణవ్ బాబు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ పార్టీకి వారి సేవ ఇంకా ఉపయోగపడాలని ఆ భగవంతుడు మనస్ఫూర్తిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూటం హరిప్రసాద్ రెడ్డి. ఎండి సాహెబ్ హుస్సేన్. చిన్నాల ఐలయ్య యాదవ్. ఎక్కేటి రఘుపాల్ రెడ్డి. గంగాడి తిరుపతిరెడ్డి. గంగాడి రాజిరెడ్డి. నల్ల కొండాల్ రెడ్డి. మాదాసి సునీల్. వడ్డేపల్లి కొమురయ్య. మ్యాక వీరయ్య. కర్ర తిరుపతిరెడ్డి. జూనుతుల మధుకర్ రెడ్డి. ఈదునూరి పైడి కుమార్. మోహన్ రెడ్డి. జగన్ రెడ్డి. పార్లపల్లి ప్రసాద్. రాచపల్లి సంపత్. ఒరేం శ్రీనివాస్. అడిగోప్పల సంపత్. వెంకన్న. ఆవాల రామకృష్ణ. గట్టయ్య. ఎండి రషీద్. నాగిడి రామ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డెంగ్యూ కేసుల పై ఆరా..!







**ఆదిలాబాద్ ఆగస్టు 15(ప్రభాత సమాచారం)** రిమ్స్ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేసారు. దాదాపు రెండుగంటలకు పైగా అయన అస్పత్రి అంతా తిరిగి అక్కడ నెలకొని ఉన్న పరిస్థితులను చూసారు. బ్లడ్ బ్యాంక్, పిల్లల వార్డు, ఫిమేల్ మెడికల్ వార్డ్ ఆర్ ఓ ప్లాంట్, ఐసోలేషన్ వార్డ్, పిడియాట్రిక్ ఐసీయు, జనరల్ వార్డ్ , బ్లడ్ టెస్ట్ గది పరిశీలించి డెంగ్యూ కేసుల పై ఆరాతీశారు. ప్రతీ వార్డులో ఉన్న పేషంట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆస్పత్రిలో డెంగ్యూ కిట్ లు, ఆర్ డి ఎస్ తగినంత ఉన్నాయా, రోజుకు ఎన్ని టెస్ట్ లు నిర్వహిస్తున్నారు అని ఫార్మసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ ఆస్పత్రి లో ఐసియు వార్డ్, ఫార్మసీ, హాజరు రిజిస్టర్, ఫార్మసీ లో మందుల నిల్వ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులను సందర్శించి రోగులను పరామర్శించారు. సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని , ఆసుపత్రి సిబ్బంది వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతీ రిజిష్టర్ క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియ, రిమ్స్ డైరెక్టర్ జైవంత్ రాథోడ్ , వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న సెక్రటరీ అనక అవినాష్

**నార్నూర్ ఆగస్టు 15(ప్రభాత సమాచారం)** మండలంలోని బలన్-పూర్ గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సచ్చదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ 100 శాతం పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ ఆలీ షబ్బీర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డును పంచాయతీ సెక్రటరీ అనక అవినాష్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అధికార యంత్రంగం తదితరులు ఉన్నారు.

## అమరుల త్యాగం వెలకట్టలేనిది

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఉట్నూర్ ఆగస్టు 15(ప్రభాత సమాచారం)** భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆంగ్లెయులతో విరోచితంగా పోరాడి ఆసువులు బాసిన వీరుల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నామని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశంలో ఆంగ్లేయుల పాలనను అంతమొందించడానికి ఎందరో మంది మహనీయులు అనేక ఉద్యమాలు చేపట్టి, ప్రాణ త్యాగాలు చేశారని పేర్కొన్నారు. అమరుల త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణి చేసిన కరీంనగర్ ఎంఎస్ఓ





**కరీంనగర్ ఆగస్ట్ 15 (ప్రభాత సమాచారం)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ముస్లిం విద్యార్థుల సంస్థ గురువారం జిల్లా హెడ్ క్వార్టర్ ఆసుపత్రిలో దాదాపు రెండు వందల మంది రోగులకు పండ్ల పాకెట్లను పంపిణీ చేసింది, ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ముస్లిం స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రసిడెంట్ డాక్టర్ సదియా నాజ్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంఎస్ఓ గత మూడు సంవత్సరాల నుండి వృద్ధాశ్రమం, అనాథాశ్రమం, మానసిక వికలాంగులలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వర్షాకాలంలో పేదలకు గొడుగులు, శీతాకాలపు దుప్పట్ల పంపిణీ చేస్తూ ప్రజలకు సహాయం చేస్తుందన్నారు. అనేక అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు, డాక్టర్ సాదియా నాజ్, ఫర్వీన్ సుల్తానా, సోఫియా నాజ్, సాజిదా, అయేషా అఫ్నాన్, అక్సా ముస్కాన్, సానియా సాల్వా, సనా ఇతర సభ్యులు పండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

